- సైబర్ నేరాల్లో భారత్‌కు పదో స్థానం
- అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు
- ప్రభుత్వం మారితే మోదీ జైలుకే: మీసాభారతి
- ఐఫోన్‌లోకి స్పైవేర్.. హెచ్చరించిన యాపిల్
- లోక్‌సభ బరిలో ఇందిర హంతకుడి కుమారుడు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ఆర్ట్ టీచర్ పరీక్ష మళ్లీ జరపండి

ఈసారి తెలుగు, ఆంగ్లంలో ఎగ్జామ్ నిర్వహించండి

ట్రిబ్‌కు హైకోర్టు ఆదేశం › 8


శుక్రవారం FRIDAY 12.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 288 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

శుక్రవారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: చవితి పగలు 1-12 వరకు. నక్షత్రం: రోహిణి రాత్రి 12-51 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-06 నుంచి సాయంత్రం 6-39 వరకు. రాహుకాలం: ఉదయం 10-43 నుంచి పగలు 12-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-31 వరకు. అమృతకాలం: రాత్రి 9-45 నుంచి రాత్రి 11-17 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





## నిరుద్యోగం.. ధరల భారం

ఈ రెండింటి ఆధారంగానే ఓటు

- ప్రతి ఇద్దరు ఓటర్లలో ఒకరి మాట ఇదే
- సీఎస్‌డీఎస్ - లోక్‌నీతి సర్వేలో వెల్లడి
- రామమందిర నిర్మాణ ప్రభావం స్వల్పమే
- అవినీతి పెరిగిందన్న 55 శాతం మంది
- రైతుపోరుకు 59 శాతం సానుకూలం

ప్రస్తుత ఎన్నికల్లో పార్టీల ప్రచారం ఎలా ఉన్నా.. సగటు ఓటరు మాత్రం తన సమస్యల చుట్టే ఆలోచిస్తున్నాడు. నిరుద్యోగం, ధరలే ప్రధానంగా ఓటేస్తామని 50శాతం మంది అభిప్రాయ పడినట్టు లోక్‌నీతి తాజా సర్వే వెల్లడించింది. › 7






### నియామకం సరే.. జీతమేదీ?

- నిరాశలో నర్సింగ్ ఆఫీసర్లు
- ఫిబ్రవరిలో ఉద్యోగాల్లో చేరిక
- 2 నెలలుగా అందని వేతనాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం › 8




### అమ్మో రికా!

- యూఎస్‌లో భారత విద్యార్థుల వరుస మరణాలు
- 3 నెలల్లో 11 మంది మృతి
- కిడ్నాప్‌లు, దోపిడీలకు బలవుతున్న విద్యార్థులు
- భద్రతపై తల్లిదండ్రుల్లో పెరుగుతున్న ఆందోళన › 12




### దళిత రైతుల సొమ్ముతో ఎన్నికల బాండ్లు

- అధిక వడ్డీ వస్తుందని నమ్మించి బాండ్లు కొనిపించారు
- బీజేపీ వాటా రూ.10 కోట్లు.. శివసేన వాటా కోటి › 12
- గుజరాత్‌లో వెలుగులోకి..
- పోలీసులకు బాధితుల ఫిర్యాదు



### గురకపెట్టే వాళ్లకు బీపీ ముప్పు!

- డయాబెటిస్‌కూ అవకాశం › 7
- అనారోగ్య సమస్యలకు సూచిక
- ఆఫ్రికన్ పరిశోధకుల వెల్లడి



### బౌద్ధంలోకి మారాలంటే అనుమతి తప్పనిసరి

- జైన, సిక్కు మతాల్లోకి వెళ్లేవారికీ వర్తింపు › 7
- గుజరాత్ ప్రభుత్వం ఆదేశాలు

# పెరిగింది ₹30నే!

## సీఎం స్పందన తర్వాతా ధాన్యానికి దక్కని మద్దతు ధర

- అధికార యంత్రాంగం జోక్యం చేసుకున్నా జనగామ మార్కెట్లో తీరు మారని కొనుగోళ్లు
- వ్యాపారుల చేతిలో రైతుల నిలువుదోపిడీ
- రూ.500 బోనస్ కాదు.. 640 రివర్స్‌లాస్
- రెండోరోజూ మార్కెట్‌కు వెళ్లి రైతాంగానికి అండగా నిలిచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే
- బాధిత రైతులకు 1,800 చొప్పున చెల్లించాలి
- క్వింటా ధాన్యం 2,200కు కొనాల్సిందే
- లేకుంటే రైతుల పక్షాన ఆందోళన చేస్తాం
- అధికారులకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరిక

జనగామ, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ)/హనుమకొండ/కమలాపూర్: 'ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై రైతుల కష్టాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి'. ఇదీ జనగామ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు ధాన్యం ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారంటూ రైతులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించిన తీరు. కానీ, › 2వ పేజీలో



జనగామ వ్యవసాయ మార్కెట్‌లో రైతులతో కలిసి ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**తక్కువ ధర చెల్లిస్తే సహించం: సీఎం**

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై, రైతుల ఉత్పత్తులకు తక్కువ ధర చెల్లించేందుకు యత్నిస్తే సహించబోము. ట్రేడర్లు, మార్కెట్ సిబ్బందిపై చర్యలకు ఆదేశించిన అదనపు కలెక్టర్‌ను అభినందిస్తున్నాను.

*- గురువారం మధ్యాహ్నం ట్వీట్‌లో సీఎం రేవంత్*

**ఆ తర్వాతా.. అదే కోత!**

ఈనామ్ ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో క్వింటాల్‌కు రూ.1,530 చొప్పున వడ్లు కొనుగోలు చేసిన వ్యాపారులు.. సీఎం ట్వీట్ తర్వాత రూ.1,560కు మాత్రమే కొనుగోలు చేశారు. అంటే రైతుకు విదిల్చింది ముప్పైరూపాయలే!



## గురుకుల టీచర్లకు నైట్‌డ్యూటీలు

- విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు సొసైటీ కార్యదర్శి ప్రత్యేక ఉత్తర్వులు
- రాత్రంతా మేల్కొని ఉండాలని ఆదేశం
- నైట్‌డ్యూటీ టీచర్ల సంఖ్య 4కు పెంపు
- ఉత్తర్వులపై ఉపాధ్యాయుల ఆగ్రహం
- ఆత్మహత్యల నివారణకు ఇదా మార్గం? అంటూ నిలదీస్తున్న సంఘాలు
- నైట్‌వాచ్‌మన్లుగా మారుస్తున్నారని ఆవేదన

హైదరాబాద్, ఏప్రిల్11 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో ఇటీవల విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. విద్యార్థుల్లో ఒత్తిడిని నివారించడంతోపాటు, వారి కదలికలను పర్యవేక్షించేందుకు టీచర్లకు నైట్‌డ్యూటీలు వేస్తూ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి గురుకుల ప్రిన్సిపాళ్లు, ఆర్సీవోలకు ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం రెండుగా ఉన్న నైట్‌డ్యూటీ టీచర్ల సంఖ్యను నాలుగుకు పెంచాలని, రెగ్యులర్ › 2వ పేజీలో

## కవిత అరెస్టు అక్రమం

- నిబంధనలకు విరుద్ధంగా సీబీఐ చర్యలు
- న్యాయస్థానాల ఆదేశాలను పాటించలేదు
- సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేశారు
- ప్రతివాదులుగా నోటీసులూ ఇవ్వలేదు
- కోర్టులో కవిత తరఫు న్యాయవాది వాదన



ఢిల్లీ, ఏప్రిల్ 11: ఢిల్లీ మద్యం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చర్యలన్నీ గుట్టుగా ఉన్నాయని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తరఫు న్యాయవాది గురువారం కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ నెల 5న కవితను విచారించేందుకు అనుమతించాలని కోర్టును కోరిందని, › 10వ పేజీలో

## ఎన్నికల వేళ విపక్ష నేతల అరెస్టా?

- దర్యాప్తు సంస్థలది ఉద్దేశపూర్వక చర్యే!
- కేంద్రప్రభుత్వ యంత్రాంగాన్ని ఈసీ నియంత్రణలోకి తీసుకోవాలి
- ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసిన 87 మంది మాజీ బ్యూరోక్రాట్లు › 7



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో బీఆర్‌ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

# జై తెలంగాణ అనేది బీఆర్‌ఎస్సే

- రేవంత్ నోటి నుంచి ఏనాడూ ఆ మాట రాలేదు
- కాంగ్రెస్, బీజేపీలకు రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు
- బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలం
- రైతుల నేస్తం కేసీఆరే: మాజీమంత్రి హరీశ్‌రావు
- చిన్నకోడూరులో కార్యకర్తలతో సమావేశం

**రేవంత్ ఎన్నడైనా జై తెలంగాణ అన్నడా ?**

*సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర లేకపోగా.. జై తెలంగాణ అంటే కాల్చిపడేస్తానని తుపాకీ పట్టుకొని తిరిగాడు. అలాంటి వ్యక్తి సీఎం కావటం మన దురదృష్టం. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు 6 గంటల కరెంటు ఇస్తే, కేసీఆర్ రూ.90 వేల కోట్లు ఖర్చుచేసి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చారు. కేసీఆర్ వల్లే గోదావరి నీళ్లు వచ్చి పంటలు పండినయ్. మనం ఇంత అన్నం ముద్ద తింటున్నామంటే అదే కారణం.*

*- హరీశ్ రావు*

సిద్దిపేట, ఏప్రిల్ 11: పార్లమెంట్‌లో తెలంగాణ కోసం మాట్లాడేది, ఢిల్లీ గడ్డపై జై తెలంగాణ అనేది బీఆర్‌ఎస్ ఎంపీలేనని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గులాబీ జెండా కప్పుకొన్నవాళ్లే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తారని, రాష్ట్రానికి ఎన్నటికైనా శ్రీరామరక్ష బీఆర్‌ఎస్సేనని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని విమర్శించారు. గురువారం సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన.. రైతులను అన్నివిధాలా ఆదుకొని నిజమైన రైతు నేస్తంగా కేసీఆర్ నిలిచారని పేర్కొన్నారు. సాగునీటి కష్టాలను తొలగించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, పల్లెల్లోనే ధాన్యం కొనుగోళ్లు, నాణ్యమైన ఉచిత విద్యుత్తు సరఫరా తదితర అనేక రైతు సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేసి అన్నదాతలకు చేయూతనిచ్చారని వివరించారు. బీఆర్‌ఎస్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ ఎదిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో నిండా ఉన్న జలాశయాలను.. కాంగ్రెస్ పాలనలో ఎండిపోయి చూస్తున్నామని అన్నారు. కేసీఆర్ కాలుపెడితే పదేండ్లు కరువు లేదని, కాంగ్రెస్ వచ్చిన 3 నెలలకే మళ్లీ కరువును తెచ్చిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ పాలనలోనే ఏపీ నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడుకున్నామని గుర్తుచేశారు.

### సదర్మాట్ నీటి కోసం రోడ్డెక్కిన రైతులు



సదర్మాట్ నీటిని విడుదల చేయాలని రైతులు రోడ్డెక్కారు. పంటలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో చేస్తున్న రైతులు